తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460

https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
24- జనవరి
2026
సంపుటి 100
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna




## చర్లపల్లి నుంచి త్రివేండ్రానికి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

త్రివేంద్రం/ చెన్నై, జనవరి తరంగాలు:

చర్లపల్లి -తిరువనంతపురం (త్రివేంద్రం) వీక్లీ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు తిరువనంతపురం -తాంబరం, నాగర్ కోయిల్- మంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, ఒక త్రిస్సూర్ గురువాయూర్ ప్యాసింజర్ రైలును శుక్రవారం సీఎం పినరయి విజయన్‌తో కలిసి తిరువనంతపురంలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు.మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రవాణాపరంగా దక్షిణాది రాష్ట్రాల మధ్య మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని వివరించారు. రాష్ట్రాల మధ్య రవాణాపరమైన అనుసంధానం కల్పించడమే తమిళనాడు ప్రజలు రెండుసార్లు పూర్తి మెజారిటీ ఇచ్చి, అధికారం కట్టబెట్టారని, అయినప్పటికీ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం గడిచిన 11 ఏళ్లలో తమిళనాడు అభివృద్ధికి వేల కోట్లు కేటాయించిందని,ువనంతపురం బీజేపీ ర్యాలీలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్నది. జనసందోహం మధ్య నుంచి ఒక చిన్న బాలుడు తన చేతుల్లో మోదీ చిత్రపటాన్ని ఎత్తిపట్టుకుని కనిపించాడు. చాలాసేపటి నుంచి బాలుడు ఆ చిత్రపటాన్ని పట్టుకుని ఉండటాన్ని మోదీ గమనించి స్పందించారు. 'బాబూ.. నువ్వు ఎక్కువ సేపు అలా చిత్రపటం పైకెత్తి నిలబడితే అలసిపోతావు. నీ చేతులు నొప్పెడతాయి. ఆ చిత్రపటాన్ని ఇకనైనా దించు.



అవినీతి ఊబిలో

# కాంగ్రెస్ సర్కారు

దొంగలు దొరికారు!

సింగరేణి కుంభకోణంపై ఉలుకుపలుకు లేదు

లీకులకు బాధ్యులెవరు?

టైంపాస్ చేయడం తప్ప సిట్ విచారణలో విషయమేమీలేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 23 తరంగాలు:

: ఫోన్ ట్యాపింగ్‌పై గత రెండే ళ్లుగా ఈ విచారణ కొనసాగిస్తున్నారని, లీకుల మీద లీకులిస్తూ, ముఖ్యంగా మా పార్టీ లీడర్ల వ్యక్తిత్వ హననం చేసే వ్యవహారానికి బాధ్యులు ఎవరని సిట్ అధి కారులను అడిగినట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. 'మాకు సంబంధం లేదండి, మీడియా ఏం రాస్తే మాకేం సంబంధం' అని వారు చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రతి సారి విచారణ పేరిట లేకపోతే ఏదో ఒక లీక్ ఇవ్వడం, లేదా విచారణకు పిలవకపోయినా ఏదో జరిగింది అంటూ లీక్ ఇవ్వడం, తెల్లారి హెడ్‌లైన్ కావడం, దానివల్ల ప్రజలు నిజమనుకొని భ్రమించే పరిస్థితులు వచ్చాయని, ఇది మంచిది కాదు అని చెప్పినట్టు వివరించారు. సిట్ విచారణకు హాజరై తెలంగాణ భవన్‌కు తిరిగివచ్చిన తర్వాత కేటీఆర్ మీడియా తో మాట్లాడారుకొన్ని పేపర్లు, కొన్ని యుట్యూబ్ ఛానల్లో మరి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారని, కొంతమంది హీరోయిన్లను వీళ్లు ఏదో ట్యాప్ చేసి బెదిరించి ఇష్టమొచ్చినట్టుగా అడ్డగోలు వ్యాఖ్యలు రాశారని.. ఇది వాస్తవమా? వాస్తవమైతే మా ముందు పెట్టాలని ప్రశ్నించినట్టు చెప్పారు. 'మీరు ఫోన్ ట్యాపింగ్ మీద ఏదో విచారణ చేస్తున్నారు కదా.. దయచేసి మీరు చెప్పండి, ఈరోజు రాష్ట్రంలో మా ప్రతిపక్ష పార్టీ నాయకులు, మా ఎమ్మెల్యేలు, మా నాయకుల ఫోన్లు ట్యాప్ కావడం లేదని చెప్పండి అని అడిగినా. వాళు ్ర.. మాకేం సంబంధం, మాకు తెలవదు.. అని నీళ్లు నమలడం తప్ప, కావడం లేదని చెప్పే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరో ఒకరిని నా పక్కన కూర్చోబెట్టి విచారించారని వస్తున్న వార్తల్లో నిజం లేదు. అక్కడ కల్వకుంట

వివరాలు2లో..

చుక్క నీటిని

# వదులుకోం

కృష్ణ, గోదావరి జలాల హక్కులు

కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధం

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

వ్యవసాయం ఒక విజ్ఞానం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

హాజరైన మంత్రులు తుమ్మల, అడ్లూరి




3లో

# మేడిగడ్డకు పరీక్షలు

కాళేశ్వరం పునరుద్ధరణ దిశగా కీలక అడుగు


షబ్బీర్ నేతృత్వంలో శాస్త్రవేత్తల బృందం

శుక్రవారం నుంచి బ్లాక్-1లో కొనసాగుతున్న ఎన్?ఐటీ పరీక్షలు



3లో

## ట్రంప్ శాంతి మండలిపై ఇయు సందేహాలు



బ్రస్సెల్స్ : అమెరికా ప్రతిపాదించిన శాంతి మండలిపై యురోపియన్? యూనియన్? తీవ్ర సందేహాలు వ్యక్తం చేసింది. ఏ రకంగా తమపై బలవంతపు చర్యలు చేపట్టినా తమని తాము

వివరాలు2లో..

# సోలార్ స్కాం!

రామగుండంలో 540 కోట్ల టెండర్

అయినవారికే కట్టబెట్టారు..

ఎలక్ట్రానిక్ పేపర్ యాప్

వివరాలు వెల్లడించిన మాజీమంత్రి హరీశ్‌రావు

సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విచారణ జరిపించాలి

హైదరాబాద్,జనవరి 23 తరంగాలు:

సింగరేణి లో బొగ్గు కుంభకోణంతోపాటు సోలార్ పవర్ స్కాం జరిగిందని మాజీ మంత్రి హరీశ్?రావు ఆరోపించారు. 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్?లో పెద్ద కుంభకోణం జరిగిందని, మూడు వేరువేరు సైట్లలో సోలార్ పవర్ ప్లాంట్ల కోసం.. తమ అనుయాయులకు కట్టబెట్టడానికి, పోటీ తగ్గించడానికి ఎంఎస్?ఎంఈలు పాల్గొనకుండా ఉండేందుకు మూడు సైట్లు కలిపి 107 మెగావాట్లతో సింగిల్ టెండర్ పిలిచారని మండిపడ్డారఇందులో ఎం ఎస్?ఎంఈలు పాల్గొనకుండా, పారిశ్రామికవేత్తలు పాల్గొనకుండా సోలార్ పవర్ ప్లాంట్లను ఎత్తుకపోవడానికి సైట్ విజిట్ సర్టిఫికెట్ అనే కండిషన్?ను పెట్టారని, వారు అనుకున్న కన్సార్షియం కంపెనీలకు 250 కోట్ల రూపాయలు




అదనంగా వచ్చేవిధంగా ఈ టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. ఈ టెండర్?ను గోల్డీ సోలార్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కన్సార్షియం కంపెనీకి అప్పచెప్పారని చెప్పారు. శవ్యాప్తంగా సోలార్ పవర్?పై టెండర్లు కొనసాగుతున్నాయని, ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తి చేయడానికి బయటి రాష్ట్రాల్లో మూడున్నర కోట్లు అవుతుందని, పైగా భూమి కూడా సోలార్ కంపెనీలదే ఉంటుందన్నారు. అయితే సింగరేణి

వివరాలు2లో..

## కౌలు రైతులకు ఇచ్చింది రూ.1490 కోట్లే !

ఎస్ఎల్‌బిసి సమావేశంలో వెల్లడి-- ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహమివ్వాలని సిఎం సూచన



అమరావతి జనవరి 23 తరంగాలు:

రాష్ట్రంలో కౌలు రైతులు అత్యధిక సంఖ్యలో ఉండగా , వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు వారికి కేవలం రూ.1490 కోట్ల రూపాయల వ్యవసాయ రుణాన్ని మాత్రమే బ్యాంకర్లు ఇచ్చారు. సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం (ఎస్?ఎల్?బిసి)లో ఈ విషయం వెల్లడైంది. వ్యవసాయ, అనుబంధ

వివరాలు2లో..

## అమెరికా సుంకాలతో సంక్షోభంలోకి జౌళి రంగం

ప్రధాని మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలి- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్?

న్యూఢిల్లీ జనవరి 23 తరంగాలు:

అమెరికా విధించిన అధిక సుంకాల కారణంగా దేశ జౌళి రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని లోక్?సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్? నాయకులు రాహుల్? గాంధీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశ టెక్స్?టైల్? రంగాన్ని రక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్? చేశారు. టెక్స్?టైల్? రంగంలోని సంక్షోభంతో ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ముప్పును

వివరాలు2లో..



జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 24 జనవరి 2026

# అవినీతి ఊబిలో కాంగ్రెస్ సర్కారు

మొదటి పేజి తరువాయి

తారక రామారావు తప్ప ఏ రావు ఎవరూ లేరు. నేను ఒక్కడినే ఉన్నాను. పోలీసులు తప్ప మరెవరూ లేరు. ఈ రోజు మంత్రుల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి, మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి అన్నది నిజం' అని తేలిపోయిందన్నారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కేటీఆర్ చెప్పారుకాలక్షేప కథాచిత్రాలు.గత రెండేళ్లుగా తమ అసమర్థ పాలనను, పరిపాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ఒకటి తర్వాత ఒకటి కాలక్షేప కథాచిత్రాలు నడుపుతున్నారని, అందులో భాగంగా నాకు నోటీసులు ఇచ్చి టెలిఫోన్ ట్యాపింగ్ మీద ఏదో విచారణ చేశారని కేటీఆర్ విమర్శించారు. ఆ విచారణకు పూర్తిగా సహకరించి దాదాపు ఏడు, ఏడున్నర గంటలు వారు అడిగిన అన్ని ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పానని, విచారణ సందర్భంగా నేను కొన్ని ప్రశ్నలు అడిగినట్టు పేర్కొన్నారుఅక్కడ ఉన్న అధికారి 'లేదండి అది కరెక్ట్ కాదు, మేము ఆల్రెడీ మీడియాకు చెప్పాం కదా' అన్నారని తెలిపారు. మీరు ఇన్ని రోజులు లీకుల పేరుతో నడిపిన కథనాలకు ఎవరు బాధ్యులు? మా కుటుంబాలకు, మాకు కలిగిన క్షోభకు, మా వ్యక్తిత్వ హననానికి ఎవరు బాధ్యులు? ఈ లీకులను మీరు నిరోధించలేరా అని అడిగినట్టు వెల్లడించారు. ఈ ప్రభుత్వం లీకు వీరుల ప్రభుత్వమని, వీళ్లు కేవలం లీకుల మీద ఆధారపడి నడిచే ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం ఇచ్చే అడ్డగోలు లీకులను దయచేసి మీడియా కూడా మీరు ఇష్టానుసారంగా ప్రచురించవద్దని, దానిలో వాస్తవం ఎంత, అవాస్తవం ఎంత ఒకసారి దయచేసి చెక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారుమొన్న హరీష్ రావు విచారణ సందర్భంగా కూడా అనేక అడ్డగోలు లీకులిచ్చారని, ఇప్పుడు కూడా ఫలానా ఆయనను తీసుకొచ్చారు, ఇట్లా చేశారు, ఉక్కిరి బిక్కిరి, ఇన్ని ప్రశ్నలు. అన్ని ప్రశ్నలు అని లీకులు ఇస్తారని విమర్శించారు. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయి, మాకు అభిమానులు ఉన్నారు, మాకు కార్యకర్తలు ఉన్నారు, మా నియోజకవర్గాల్లో మాపై ఆశలు పెట్టుకున్న ప్రజలు ఉన్నారు. వాళ్ళు బాధపడతారని, ఇష్టమొచ్చినట్టుగా అల్లి వార్తలు రాయవద్దన్నారు.ఎన్ని సిట్లు వేసినా సహకరిస్తాంఒక మంత్రి స్వయంగా 'నా ఫోన్ ట్యాప్ అయి ఉంది, నేను మీతో మాట్లాడలేను' అని జర్నలిస్టులకు చెప్పుకునే దుస్థితి ఈరోజు ఈ రాష్ట్రంలో ఉన్నదా లేదా మీరు చెప్పండి అని అడిగానని, దానికి కూడా సమాధానం చెప్పకుండా అది కాదు ఇది కాదు అని తప్పించుకునే ప్రయత్నం తప్ప వారు మాత్రం సూటిగా సమాధానం చెప్పలేదని తెలిపారు. అడిగిన ప్రశ్నలే అడుగుతూ మళ్ళీ మళ్ళీ అడుగుతూ.. ఒక 300 పేర్లు చదువుతూ ఈయన తెలుసా, ఈయన తెలుసా, ఫలానా ఆయన తెలుసా అని దానితోనే ఎనిమిది గంటలు టైంపాస్ చేయడం తప్ప అక్కడ విషయం ఏమీ లేదని ఎద్దేవా చేశారమేము ఒక పార్టీగా, బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ఏ విచారణకు పిలిచినా మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని, మీరు ఎన్ని కేసులన్నా పెట్టండి, ఎన్ని సిట్లన్నా వేయండి... బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా పూర్తి స్థాయిలో చట్టాన్ని గౌరవించే వ్యక్తులుగా సహకరిస్తామని, మీరు ఎన్ని సార్లు పిలిచినా వస్తామని చెప్పారుసి.ంగరేణి కుంభకోణంపై ఉలుకుపలుకు లేదుసిం గరేణి టెండర్లలో దొంగలు దొరికారని, సింగరేణి టెండర్లలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య వాటాల పంచాయతీలో దొంగలు దొరికినారు అని చెప్పి హరీష్ రావు ప్రెస్ మీట్ పెట్టి ఆధారాలతో సహా ఇస్తానని చెప్తే కూడా ఇప్పటివరకు ఉలుకు లేదు పలుకు లేదన్నారు. ముఖ్యమంత్రి అనుచరుడు, అత్యంత సన్నిహితమైన వ్యక్తి, అట్లాగే మంత్రి గారి ఓఎస్డీ మధ్య జరిగిన పంచాయతీ... రూ. 300 కోట్ల రూపాయల కోసం ఒక పారిశ్రామికవేత్త తలకు తుపాకీ పెట్టినారు అని చెప్పి కేసు నమోదైతే దాని మీద సిట్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారుస్వయంగా రెవెన్యూ మంత్రి కొడుకు భూ కబ్జాలు చేస్తూ గుండాలను తీసుకొని స్వైర విహారం చేస్తుంటే దానిపైన సిట్ వేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఐఎల్టీపీ అని చెప్పి పారిశ్రామిక భూములను కొల్లగొట్టి 5 లక్షల కోట్ల హైదరాబాద్ ప్రజల ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుంటే దాని మీద ఎస్ఐటి ఎందుకు ఉండదన్నారుకేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్‌లో ముఖ్యమంత్రి బావమరిది కింగ్ పిన్‌గా ఇవాళ కేంద్ర ప్రభుత్వ పథకంలో కూడా మరి అర్హతలు లేకపోయినా టెండర్లు కట్టబెడుతున్నారని ఆధారాలు కేంద్ర ప్రభుత్వానికి ఇస్తే దాని మీద సిట్ ఉండదన్నారు. ఒక ఏఐసీసీ సెక్రెటరీ రూ.8 కోట్ల అడుగుతున్నాడు, లేకపోతే పని చేయనిస్తలేడు అని బెదిరించారని కాంట్రాక్టర్ సంస్థ ఫిర్యాదు చేస్తే చర్య ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ప్రజల దృష్టి మరల్చేందుకే. ఎన్నిసార్లు పిలిచినా వస్తాం, మీరు ఎన్ని ప్రశ్నలు అడిగినా ఆన్సర్ చెప్తాం, బాధ్యతగల నాయకులుగా చట్టాన్ని గౌరవించే పద్ధతిలో ముందుకు పోతామని కేటీఆర్ అన్నారు. వాళ్ళ దగ్గర కేస్ కూడా ఏం లేదని, ఏదో ఇష్టం వచ్చినట్టుగా ప్రశ్నలు అడిగిందే అడగడం, తిప్పి తిప్పి అడగడం.. తప్ప ఏమీ కూడా లేదన్నారు. గత రెండేళ్లుగా, ఈ ప్రభుత్వ అసమర్థతను, వైఫల్యాలను, వారి అవినీతిని బీఆర్ఎస్ నాయకత్వం ప్రతిరోజూ ఎండగడుతోందన్నారునన్ను సాక్షిగా పిలిచారా లేక మరేదైనా కారణంతోనా అన్నది నాకు తెలియదు కానీ, వాళ్ళు అడిగిందే అడిగారని, ఏదో ఒక కథను సృష్టించి, ప్రజలను భ్రమింపజేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల దృష్టిని వారి వైఫల్యాల నుంచి మరల్చడానికి పోలీసు వ్యవస్థను రేవంత్ రెడ్డి వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము భయపడే వాళ్లమైతే సమయం అడుగుతుంటిమి, కోర్టుకు వెళ్తుంటిమని చెప్పారుఎలక్టోరల్ బాండ్లపై సిట్ ప్రశ్నల 7 గంటల పాటు కేటీఆర్ సుదీర్ఘ విచాం జూబ్లీహిల్స్ పీఎస్ వద్ద ఉద్రికహైదరాబాద్, రాష్ట్ర రాజ కీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపి ంగ్ కేసు విచారణ కీలక మలుపు తిరి గింది. ఇన్నాళ్లూ కేవలం ప్రతిపక్ష నేతల సమాచారం తెలుసుకోవడానికే ట్యాపింగ్ జరిగిందన్న వాదన నుంచి.. రాజకీయ విరాళాలు, బలవంతపు వసూళ్ల కోణంలోకి దర్యాప్తు మళ్లింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ శు క్రవారం దాదాపు 7 గంటల పాటు ప్రశ్నించిందిప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఖాతాలోకి వచ్చి న ఎలక్టోరల్ బాండ్లు, వాటి వెనుక ఉన్న వ్యాపారవేత్తల ఫోన్ ట్యాపింగ్ అంశాలనే అస్త్రాలుగా చేసుకుని జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో.. సిట్ విచారణ సాగినట్లు సమాచారం. వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ చేసి, వారి వ్యక్తిగత, వ్యాపార బలహీనతలను తెలుసుకుని.. వాటిని అడ్డుపెట్టుకుని పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో విరాళాలు ఇప్పించుకున్నారా.. అని ప్రశ్నించినట్లు స మాచారంసంధ్య శ్రీధర్‌రావు నుంచి వచ్చి న రూ.12 కోట్ల బాండ్ల వ్యవహారంపై లోతు గా ఆరా తీశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఆర్థిక వ్యవహారాలపై మీకున్న పవర్ ఏంటి.. నిధుల సమీకరణలో పోలీసు అధికారులను వాడుకున్నారా.. అన్న ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పా ల్సి వచ్చిందని తెలిసింది. ట్యాపింగ్ కోసం అత్యధునిక ఇజ్రాయెల్ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడానికి పార్టీ నిధులు వాడారా వార్ రూమ్ ఏర్పాటు అంశాన్ని ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రశ్నించారు. ఓ న్యూస్ ఛానల్ ఎండీ శ్రవణ్‌రావు తో ఉన్న సంబంధాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సినీ ప్రముఖులు, రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులపై నిఘా పెట్టడం వెనుక ఉన్న ఉద్దేశ్యాలను అడిగినట్లు సమాచారంజూబ్లీహిల్స్ వద్ద హైటెన్షన్.విచారణ జరుగుతుం డగానే జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ నేతను అక్రమంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణు లు, మహిళా నేతలు స్టేషన్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.

# సోలార్ స్కాం!

మొదటి పేజి తరువాయి

భూమి కేటాయించి, సోలార్ ప్లాంట్లు పెట్టి సోలార్ పవర్ ఉత్పత్తి చేసినందుకు ఒక మెగావాటుకు రూ. 5.4 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఆ కాంట్రాక్టర్?కు చెల్లించబోతున్నదని చెప్పారురూ. 540 కోట్ల ఈ టెండర్?ను వారికి కావాల్సినవారికి కట్టబెట్టారని, సింగరేణి దాదాపు రూ. 200 కోట్లు అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సోలార్ పవర్ స్కాం రామ గుండంలో జరిగిందని శుక్రవారం తెలంగాణ భవన్?లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు.కావాల్సిన వారికే..67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ విషయంలో దాదాపు ఏడు కోట్లకు ఒక మెగావాటు సోలార్ పవర్ ఉత్పత్తికి ఈ ప్లాంట్?ను కట్టబెట్టారని, ఇది నేషనల్ ఆవరేజ్ కంటే డబుల్ కాస్ట్ అని తెలిపారు. రూ. 480 కోట్ల కు వారికి కావలసిన కంపెనీకి కట్టబెట్టారని, ఈ కంపెనీకి కూడా సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనలు మార్చడం తమ అనుయాయులకు కట్టబెట్టడం కోసమేనన్నారు. అక్కడో రూ. 250 కోట్లు, ఇక్కడ రూ. 250 కోట్లు నేరుగా చేతులు మారాయని.. రూ. 500 కోట్లు అదనంగా చెల్లింపులు జరిగాయని చెప్పారు.కేంద్రమంత్రి కిషన్?రెడ్డి కొత్తగూడెంలో సింగరేణి హెడ్?ఆఫీస్?కి వెళ్లి రివ్యూ చేస్తున్నారని మాకు సమాచారం ఉందన్నారు. కిషన్?రెడ్డి రెండేళు బొగ్గు మంత్రిగా ఉన్నా కూడా ఇప్పటిదాకా పట్టించుకోలేదని, బీఆర్?ఎస్ బయట పెడితేనే ఢిల్లీలో ఎమర్జెన్సీ మీటింగ్ అయిందని హరీశ్?రావు అన్నారు. ఢిల్లీ కిషన్?రెడ్డి.. గల్లీకి వచ్చి కొత్తగూడెంలో సింగరేణిపై మీటింగ్ పెడుతున్నారని అన్నా రు. ఈ కుంభకోణంపై విచారణ జరపాలని కిషన్?రెడ్డికి విపులంగా ఒక లేఖ రాస్తున్నానని ప్రకటించారు.కిషన్?రెడ్డికి లేఖ..శ్రీరాంపూర్ ఓబీ టెండర్ ఏడుసార్లు ఎందుకు వాయిదా పడ్డదో కేంద్రమంత్రి కిషన్?రెడ్డి విచారణ చేపట్టాలని సూచించారు. ఇది కూడా సైట్ విసిట్ సర్టిఫికెట్?తోనే టెండర్లను ఖరారు చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక మొత్తం సైట్ విసిట్ సర్టిఫికెట్?తో 6 ఓబి కాంట్రాక్టర్లకు టెండర్లు పిలిచారని, ఈ ఆరు ఓబీ కాంట్రాక్టర్లను వెం టనే రద్దు చేయాలని హరీశ్?రావు డిమాండ్ చేశారు. సైట్ విసిట్ సర్టిఫికెట్?తో టెండర్లను పిలిచిన ప్రతి టెండర్?ను రద్దు చేయాలని బీఆర్?ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారుజైపూర్?లో సింగరేణి కడు తున్న థర్మల్ పవర్ ప్లాంట్?లో కూడా అవకతవకలు జరిగాయని, వాటి మీద కూడా త్వరలో సమాచారం బయట పెడతామని, వాటి మీద కూడా కిషన్ రెడ్డి విచారణ జరిపించాలన్నారు. రేవంత్ రెడ్డి నీకు నిజాయితీ ఉంటే నీ బావమరిది సృజన్ రెడ్డిపై సిట్ వేయాలని, సింగరేణి కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారుకాంగ్రెస్, బీజేపీ మధ్య ఫెవికాల్ బం ధం లేకపోతే ఇప్పటివరకు పిలిచిన అన్ని టెండర్లు రద్దు చేయాలని, పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విచారణ సిట్టింగ్ జడ్జితో జరుపుతారో, సీబీఐతో జరుపుతారో మీ ఇష్టమని, అన్ని విషయాలు బయటకు తేవాలని సూచించారు.ప్రకాశం ఖని స్కాం... శ్రీరాంపూర్ ఓబీ మరో స్కామ్..దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీల్ విజిట్ సర్టిఫికెట్ అనేది పెట్టడం వల్లనే ఈ స్కాం బయటపడిందన్నారు. ఇక్కడ కూడా సైట్ విసిట్ సర్టిఫికెట్ పెట్టి టెండర్?ని పిలిచారని, ఫిబ్రవరి రెండో తారీఖు గడువు ఉందని, ఇక్కడ కూడా రింగు చేస్తున్నారని.. మరి సైట్ విసిట్ విధానం తప్పయితే ప్రకాశం గని టెండర్?ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 1,044 కోట్లతో సైట్ విసిట్ సర్టిఫికెట్ పెట్టి ఈ టెండర్?ని కూడా పిలిచారు కాబట్టి ప్రకాశం గని టెండర్?ని కూడా తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారుశ్రీరాంపూర్?లో ఓబీ రూ. 600 కోట్ల వర్క్ టెండర్ పిలిచారని, టెక్నికల్ బిడ్ ఓపెన్ చేసి ఫైనాన్షియల్ బిడ్డు కోసం ఏడుసార్లు డేట్ ఇచ్చి వాయిదా వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి చెప్పడంతో ఫైనాన్షియల్ బిడ్డును ఏడుసార్లు వాయిదా వేశారని చెప్పారు. హైదరాబాద్ హోటల్?లో ముఖ్యమంత్రి బావమరిది సృజన రెడ్డి సెటిల్మెంట్లు కుదరకపోవడం వల్ల ఏడుసార్లు వాయిదా వేశారని ఆరోపించారు.సీఎం బామ్మర్ది కోసమేరేవంత్ రెడ్డి బావమరిది కోసమే సింగరేణిలో భారీ కుంభకోణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్?రెడ్డి అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆధారాలతో సహా రేవంత్ రెడ్డి బావమరిది సృజన్?రెడ్డి బాగోతం బయటపెట్టినందుకే డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభమయ్యాయన్నారు. గతంలో తెలంగాణలో తెలంగాణ సిరుల గని సింగరేణి అనే మాట ఉండేదని, ప్రస్తుతం సింగరేణి సృజన్ గనిగా మారిపోయిందని ఎద్దేవా చేశారుఒక మంత్రి తన సోదరుని కంపెనీకి సైట్ విసిట్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదని ఏకంగా అధికారికి ఉత్తరం రాశారని, ఈ వాటాల పంచాయతీ కాంగ్రెస్ పార్టీకి ఉరితాడుగా మారిందన్నారు. అందుకే సిట్ పేరు మీద రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభించారని, ఇదొక మైన్ బ్లాక్ కుంభకోణం కాదు. ఇది చాలా పెద్ద కుంభకోణమని ఆరోపించారు. బావమరిది సృజన్?రెడ్డి కోసం చేసిన ఈ కుంభకోణం దేశం మొత్తం చర్చనీయాంశంగా మారిందని, మొదటిసారి ఢిల్లీలో కోల్ మినిస్ట్రీ ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టిందని, ఇలా ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడు జరగలేదన్నారు.రేవంత్ రెడ్డి చేసిన ఈ బొగ్గు కుంభకోణం వల్ల తెలంగాణ ప్రతిష్ట దెబ్బతిన్నదని, కోల్ స్కాం ఎట్లా అయితే యూపీఏ ప్రభుత్వ పతనానికి దారితీసిందో నేటి ఈ బొగ్గు కుంభకోణంతో కాంగ్రెస్ పతనానికి బీజం పడిందన్నారు. ఈ గండం గట్టేక్కేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకు బీజేపీతో కుమ్మక్కై ఈ సిట్ల డ్రామా చేస్తున్నారని, ఈ డ్రామాలో భాగంగా మొన్న నాకు, నేడు కేటీఆర్?కు సిట్ నోటీసులు ఇచ్చి ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. మీరు ఎన్ని చేసినా మీ అవినీతిని బయట పెట్టకుండా ఊరుకోబోమని, మీ చిట్టాలను బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారుస్క్రిప్టెడ్ ఇన్వెస్టిగేషన్ టీంగా సిట్..ఈరోజు రాష్ట్రంలో సిట్ అంటే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం కాదు.. స్క్రిప్టెడ్ ఇన్వెస్టిగేషన్ టీంగా మారిందన్నారు. వరుసగా మీడియాకు లీకులు ఇస్తున్నారని, ఆ లీకులకు ఆధారాలు ఏమిటి అని ప్రశ్నించారు. మీడియా సంస్థలు కూడా నిజంగానే జరుగుతున్నట్టు ఆ లీకులను ప్రసారం చేస్తున్నాయని, వాస్తవ పరిస్థితులు వేరు.. ఇస్తున్న లీకులు వేరు అన్నారు. మొన్న నేను ఇన్వెస్టిగేషన్?కి వెళ్ళినప్పుడు కూడా నాపైన ఇలాంటి దుష్ప్రచారం చేశారని, వాస్తవానికి జరిగింది వేరు.. బయట లీకులు ఇస్తూ ప్రచారం చేయించిన స్క్రిప్ట్ వేరు అని స్పష్టం చేశారుఒకరకంగా ఇది రాజ్యాంగం మీద దా, వ్యక్తిత్వ హననం అవుతుందన్నారు. ఈ లీకులకు బాధ్యత వహించాలి?, లీకులు చేసిన వాళ్ళ పరిస్థితి ఏమిటి అనేది వాళ్ళు ఆలోచించుకోవాలి కదా అని నిలదీశారు. కేటీఆర్ విషయంలో కూడా మీరు పదే పదే దుష్ప్రచారాన్ని, తప్పుడు లీకులను ప్రసారం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లీకు వార్తల విషయంలో చిల్లర రాజకీయాలు, డ్రామాలు చేస్తోందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇది రేవంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనమని, చాతకాని వాళ్ళు చేసేపని ఇదని ఎద్దేవా చేశారు. 'రేవంత్ రెడ్డీ.. నీకు ధైర్యం ఉంటే వీడియో బయట పెట్టాలి. దమ్ముంటే నువ్విచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలి' అని సవాల్ చేశారు.

# కౌలు రైతులకు ఇచ్చింది రూ.1490 కోట్లే!



మొదటి పేజి తరువాయి

రంగాలకు రూ.2.96లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్లు, అందులో కౌలు రైతులకు రూ.1490 కోట్ల మేర రుణాలు ఇచ్చినట్లు వారు వివరించారు. ఇవిగాక ఎంఎస్?ఎంఇలకు రూ.95,714 కోట్ల రుణం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఎం మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారని అన్నారు. ప్రభుత్వానికి విశ్వసనీయత ఉంటే తక్కువ వడ్డీకే రుణాలు వస్తాయని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల ప్రభుత్వ రుణాలను రీషెడ్యూల్? చేయించినట్లు చెప్పారు. ఈ చర్య వల్ల ప్రభుత్వానికి రూ.1108 కోట్ల మేర ఆదా అయిందని చెప్పారు. రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ఇలా రీ షెడ్యూల్? చేసుకునే అవకాశం ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఎంఎస్?ఎంఇలకు ప్రోత్సాహం అందించడంతోపాటు భారీగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. ఎస్?సి, ఎస్?టి, బిసిలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని, అప్పుడే అన్ని రంగాల్లో పేదలు ఎదుగుతారన్నారు. రెన్యూవబుల్? ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు అత్యధికంగా రుణాలివ్వాలని సూచించారు. పిపిపి ప్రాజెక్టులకు విజిఎఫ్? ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. వన్?ఫ్యామిలీ -- వన్? ఎంటర్? ప్రెన్యూయర్? విధానంతో ముందుకెళుతున్నామ న్నారు. సర్వీస్? సెక్టార్? పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నామని, రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్? వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయంతో సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలన్నారు. రాజధాని అమరా వతిని ఫైనాన్స్? సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. 5లక్షల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్? ఖాతాలపై 15 రకాల చార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు వెంటనే ఈ చార్జీలను తగ్గించాలని ఆయన సూచించారు. ఇకపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని సిఎం పేర్కొన్నారు. రతన్? టాటా ఇన్నోవేషన్? హబ్? ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికివివిధ భ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్లు బ్యాంకర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. అమరావతిలోని రతన్? టాటా ఇన్నోవేషన్? హబ్? ప్రధాన కార్యాలయానికి యూనియన్? బ్యాంక్? సపోర్టు చేస్తోందని వెల్లడించారు. రాజమండ్రి స్పోక్? హబ్?కు ఎస్?బిఐ, బ్యాంక్? ఆఫ్? బరోడా, అనంతపురం స్పోక్? హబ్?కు కెనరా బ్యాంక్?, విశాఖ స్పోకహేబ్?కు పంజాబ్? నేషనల్? బ్యాంక్?, తిరుపతి స్పోక్? హబ్?కు ఇండియన్? బ్యాంక్?, విజయవాడ స్పోక్? హబ్?కు హెచ్?డిఎఫ్?సి బ్యాంకులు సహకారం ఇస్తున్నట్లు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు తెలిపారు. ఇక లీడ్? బ్యాంకుగా యూనియన్? బ్యాంక్?, రతన్? టాటా ఇన్నోవేషన్? హబ్?కు తన సిఎస్?ఆర్? నిధుల నుంచి రూ.10 కోట్లు విరాళం ఇచ్చిందన్నారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్?, కొండపల్లి శ్రీనివాస్?, సిఎస్? విజయానంద్?, యూనియన్? బ్యాంక్? ఎమ్?డి, ఆర్?బిఐ ప్రాంతీయ డైరెక్టర్?, నాబార్డు జిఎం, జాతీయ ఎస్?సి, ఎస్?టి కమిషన్? డైరెక్టర్లు హాజరయ్యారు.

# ట్రంప్ శాంతి మండలిపై ఇయు సందేహాలు

మొదటి పేజి తరువాయి

రక్షించుకుంటామని తెలిపింది. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత యురోపియన్? యూనియన్? కౌన్సిల్? అత్యవసరంగా సమావేశమైంది. ఆ సమావేశం అనంతరం కౌన్సిల్? అధ్యక్షులు ఆంటానియో కోస్టా పత్రికా సమావేశంలో మాట్లాడారు. బోర్డ్? ఆఫ్? పీస్?కు సంబంధించిన పలు అంశాలపై ఇయుకు తీవ్రమైన సందేహాలు వున్నాయని కోస్టా తెలిపారు. అసలుఈ మండలి పరిధి ఎంతవరకు వుంటుంది, దీనిపాలనా వ్యవహారాల పరిస్థితి ఏమిటి, యుఎన్? నిబంధనావళితో దీనికి గల సంబంధాలెలా వుంటాయనే అంశాలపై అనేక అనుమానాలు వున్నాయని చెప్పారు. ఒకవేళ యురోపియన్? యూనియన్?పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నాలు జరిగినా వాటి నుండి తమను తాము కాపాడుకోగలమని, సభ్య దేశాల ప్రజలు, వాణిజ్యంతో ఉపయోగించడానికి వీలుగా ఇయు వద్ద కావాల్సిన సాధనాలు, సామర్థ్యాలు వున్నాయన్నారు. అమెరికా తాజాగా చేస్తున్న బెదిరింపులు, గ్రీన్?లాండ్?పై తాజా వ్యాఖ్యలు, తరువాత ట్రంప్? తీసుకోబోయే చర్యలు వంటి అంశాలపై చర్చించేందుకు గురవారం పొద్దుపోయిన తర్వాత ఇయు నేతలు అత్యవసరంగా భేటీ అయ్యారు.


# అమెరికా సుంకాలతో సంక్షోభంలోకి జౌళి రంగం

మొదటి పేజి తరువాయి

ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోషల్?మీడియా ఎక్స్?లో రాహుల్?గాంధీ ఒక పోస్టు చేశారు. అలాగే, ఇటీవల హర్యానాలో ఒక వస్త్ర కర్మాగారాన్ని సందర్శించిన వీడియోను కూడా రాహుల్? గాంధీ షేర్? చేశారు. 'అమెరికా విధించిన 50 శాతం సుంకాలు, అనిశ్చిత దేశ వస్త్ర ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి' అని రాహుల్? తన పోస్టులో తెలిపారు.

'ఉద్యోగాలు కోల్పోవడం, ఫ్యాక్టరీ మూసివేతలు, తగ్గిన ఆర్డర్లు మన 'డెడ్? ఎకానమీ' యొక్క నిజం' అని రాహుల్? జోడించారు. అయినా ప్రధానమంత్రి పట్టించుకోవడం లేదని విమర్శించారు. '4.5 కోట్లకు పైగా ఉద్యోగులు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ మోడీ ఎటువంటి ఉపశమనం ఇవ్వలేదు. సుంకాల గురించి మాట్లాడ్డం లేదు. మోడీజీ, మీరు బాధ్యతయుతమైన పదవిలో ఉన్నారు. దయచేసి ఈ విషయంపై మీ దృష్టిని మళ్లించండి' అని రాహుల్? గాంధీ తెలిపారు.

# మేడిగడ్డకు పరీక్షలు



హైదరాబాద్, జనవరి 23 తరంగాలు:
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కీలక పరిణామం చోటుచేసుకున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తును నిర్ణయించే దశలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉంది. రాష్ట్రానికి జీవనాడిగా భావిస్తున్న ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ వద్ద చోటుచేసుకున్న నష్టాలు, భద్రతా ప్రమాణాల నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థ సీడబ్ల్యూపీఆర్?ఎస్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్) శాస్త్రవేత్తల బృందం శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృత పరీక్షలను చేపట్టిందిఈ పరీక్షల ఫలితాలు కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ దిశ, భవిష్యత్తు కార్యాచరణను పూర్తిగా ప్రభావితం చేయనున్నాయి. మేడిగడ్డ బరాజ్?లో గతంలో జరిగిన నిర్మాణ లోపాలు, కాంక్రీట్ క్షీణత, ఫౌండేషన్ స్థిరత్వంపై అనుమానాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సంస్థల సహకారాన్ని కోరింది. దానికి స్పందనగా సీడబ్ల్యూపీఆర్?ఎస్ రంగంలోకి దిగింది. ఈ సంస్థ దేశవ్యాప్తంగా డ్యాములు, బరాజ్?లు, హైడ్రాలిక్ నిర్మాణాల భద్రతపై నిపుణత్వం కలిగి ఉండటంతో, మేడిగడ్డపై జరుగుతున్న అధ్యయనం అత్యంత ప్రామాణికంగా భావిస్తున్నారు.కాళేశ్వరం భవిష్యత్తుకు కీలకంగా..సీడబ్ల్యూపీఆర్?ఎస్ రూపొందించనున్న తుది నివేదిక కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉండనుంది. ఈ నివేదికలో మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ సాధ్యాసాధ్యాలు, మరమ్మతులు సరిపో తాయా? లేక పునర్నిర్మాణం అవసరమా?, దీర్ఘకాలిక భద్రతకు తీసుకోవాల్సిన సాంకేతిక చర్యలు, నీటి నిల్వలు, ఆపరేషన్ విధానాల్లో మార్పులపై సూచనలు వంటి అంశాలపై స్పష్టమైన సిఫార్సులు ఉండనున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ సాగునీరు, తాగునీరు, పరిశ్రమల అవసరాలకు కీలకమైనదిగా ఉండటంతో ఈ నివేదికపై రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలే మేడిగడ్డ భవిష్యత్తును, అలాగే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు దిశను నిర్ణయించనున్నాయి. మొత్తంగా మేడిగడ్డ బరాజ్?లో సీడబ్ల్యూపీఆర్?ఎస్ శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్న సమగ్ర పరీక్షలు కాళేశ్వరం పునరుద్ధరణ దిశగా కీలక మలుపుగా మారుతున్నాయి. ఈ శాస్త్రీయ అధ్యయనం పూర్తయ్యాక తీసుకునే నిర్ణయాలపై లక్షలాది రైతులు, కోట్లాది ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉండటం గమనార్హం. సీడబ్ల్యూపీఆర్?ఎస్ సీనియర్ శాస్త్రవేత్త షబ్బీర్ నేతృత్వంలో అనుభవజ్ఞులైన సివిల్, హైడ్రాలిక్, జియోటెక్నికల్ ఇంజినీర్లు, స్ట్రక్చరల్ సేఫ్టీ నిపుణులతో కూడిన బృందం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలిస్తోంది. బ్యారేజీ డిజైన్ ప్రమాణాలు, నిర్మాణ సమయంలో పాటించిన నిబంధనలు, నీటి ఒత్తిడి వల్ల ఏర్పడిన ప్రభావాలు, వరద ప్రవాహం సమయంలో నిర్మాణంపై పడిన భారం, వంటి అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేస్తున్నారమేడిగడ్డ బ్యారేజీలో అత్యంత సున్నితంగా గుర్తించిన బ్లాక్-1 వద్ద ప్రస్తుతం ఎన్?ఐటీ (నాన్ డిస్ట్రక్టివ్ ఇన్వెస్టిగేషన్ టెస్ట్) కొనసాగుతున్నాయి. ఈ పరీక్షల్లో అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ టెస్ట్, రీబార్ డిటెక్షన్, కాంక్రీట్ స్ట్రెంగ్త్ అంచనా, అంతర్గత చీలికల గుర్తింపు వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగిస్తున్నారు. ఈ పరీక్షల ద్వారా నిర్మాణాన్ని దెబ్బతీయకుండా లోపలి పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందిఅవసరమైతే ఇతర బ్లాక్?లకు కూడా ఈ పరీక్షలను విస్తరించే యోచనలో అధికారులు ఉన్నారు. బరాజ్ కింద ఉన్న ఫౌండేషన్, నేల స్థితిగతులపై కూడా సీడబ్ల్యూపీఆర్?ఎస్ బృందం ప్రత్యేక దృష్టి సారించింది. మట్టి బలం, సీపేజ్ సమస్యలు, అండర్-సీప్ ప్రభావం వంటి అంశాలు గతంలో తలెత్తిన నష్టాలకు కారణమా? అన్న కోణంలో లోతైన విశ్లేషణ జరుగుతోంది. ఈ అంశాలే భవిష్యత్తులో బ్యారేజీ భద్రతకు కీలకంగా మారనున్నాయి.

# చుక్క నీటిని వదులుకోం

హుజూర్?నగర్/మఠంపల్లి, జనవరి 23: కృష్ణ, గోదావరి జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ, గోదావరి జ లాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధమని నీటిపారుదల శాఖ మం త్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మం డలంలోని మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వా మిని గవర్నర్ జిష్ణుదేవ్?వర్మ దంపతులతో కలిసి మంత్రి ఉత్తమ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఆవరణ లో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్?ని సందర్శించారులబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం హు జూర్?నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు. కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్?కు, డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. హుజూర్?నగర్, కోదాడ ప్రజల జీవి తాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నా రుఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు.

# రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి..

పాలేరు ఆర్సీ, 23జనవరి (తరంగాలు) : రైతు రిజిస్ట్రేషన్ మండలంలోని ప్రతి రైతు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సూచించారు. మండలంలోని కూసుమంచి రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఏవో వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని తెలిపారు.భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ ఐడిని ప్రామాణికంగా తీసుకుంటారని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తికాని రైతులకు వచ్చే విడత పిఎం కిసాన్ నిధులు నిలిపివేయబడతాయని, కావున ఇంకా నమోదు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉండే రైతులు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా, మండలంలో వ్యవసాయ భూమి ఉండి ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటున్న రైతులు వారికి దగ్గరలో గల మీసేవ ద్వారా కూడా నమోదు చేయించుకోవచ్చని సూచించారు.


రామడుగు వాణి



# పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం**

**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 23 తరంగాలు : పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్థంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జ్ గా తాటికాయల వివేకానంద

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 23,(తరంగాలు): మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందినదిన తాటికాయల వివేకానందను తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జి గా నియమించి. నియామక పత్రము ను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య అందజేసారు.వివేకానంద గతం లో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉప అధ్యక్షుడుగా, కార్యదర్శిగా, జిల్లా కన్వీనర్ గా పని చేశారు. వరంగల్ జిల్లా లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ను బలోపేతం చేయాలనే ప్రధాన లక్ష్యంగా వివేకానంద ను వరంగల్ జిల్లా ఇంచార్జి గా నియమించనైనది. ఈ కార్యక్రమంలో జెంగిలి భాస్కర్ తెలంగాణా అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్, వర్ధన్నపేట మండల నాయకులు తుల్లా అనీల్ , మరుపట్ల రమేష్ , బోయిని రవికుమార్ పాల్గొన్నారు



**అధికారులు రాక కొరకు భద్రతా**

# ఏర్పాట్ల ను పరిశీలించిన ఎస్పీ డా. శబరీష్



కేసముద్రం, మహబూ బాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 23, తరంగాలు: శనివారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి పాల్గొననున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ హెలిప్యాడ్ స్థలం, ప్రజల రాకపోకల నియంత్రణ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## షిర్డీలో అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏ ఐ ఎస్ జీ ఈ ఎఫ్) మహాసభలు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 23 తరంగాలు :షిర్డీషిర్డీ మహారాష్ట్రలోని షిర్డీ లో జరుగుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏ ఐ ఎస్ జీ ఈ ఎఫ్) మహాసభలలో తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం టీఎన్జీవోస్ నాయకులు ఉత్సాహం గా పాల్గొన్నారుభారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలపై ఈ మహాసభల్లో భాగంగా నిర్వహించిన వర్క్?షాప్? లో లోతైన చర్చలు జరిగాయి. ఈ కార్యక్ర మంలో ముఖ్య నాయకులు మారం జగదీ శ్వర్, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు టీజీ ఈ జేఏసీ చైర్మన్ కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ కోశాధికారి గుంటుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు ఽ టి జి ఈ జె ఎ సి జిల్లా చైర్మన్ కొమరగిరి దుర్గాప్రసాద్ టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు. ఏలూరి హరికృష్ణ కోణార్, జిల్లా జాయింట్ సెక్రెటమహాసభ తీర్మానాల దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ, ఉద్యోగుల హక్కులు, పెండింగ్? లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది.ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తీర్మానాలు చేశారు. వివిధ రాష్ట్రాల్లోని ప్రభు త్వ ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొం దించడం,ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యోగుల ఆకాంక్షలను జాతీయ వేదికపై వినిపించామ ని,ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



# ఉచిత పశు వైద్య శిబిరం



జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 23, (తరంగాలు): మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వ ర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ కడదూరి మమత సోమయ్య ఉపసర్పంచ్ ఇంతల రాజు ప్రారంభిం చినారు. ఉప్పుగల్ పశువైద్య ధికారి డా . కాకుమాను శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిరా రణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశు వులకు ఉప్పుగల్ పశువైద్యాధికారి కాకుమా ను శ్రీనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు పంపిణీ చేయడం జరి గింది. ఈ శిబిరంలో 48పశువులు రాగా 16 ఎదుకు రాని 24 దూడలకు నట్టల నివారణ మందులు 4గెదేలకు కృత్రిమ గర్భధారణ 16గర్భకోశ వ్యాధులకు చిక ిత్సలు జరిపినారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంపటి.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు సాంబరాజు. దివ్య కత్తుల లచ్చయ్య ,సంపత్, సుదగోని గోపాల్, ఇంటాస్ రిప్రెసెంటేటివ్ శ్రీధర్ గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
శనివారం 24 జనవరి 2026

# బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహా న్ని బద్దలు కొట్టండి

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,**
**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**
**ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘనంగా**
**ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభ**
**జెడ్పీ సెంటర్ నుండి భక్త రామాదాస్**
**కళాక్షేత్రం వరకు భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ**




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 23 తరంగాలు : దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం,ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ శక్తులు కలిసి దేశానికి బిగిస్తున్న కుల మతోన్మాద ఫాసిస్ట్ పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి, యువతపైనే ఉన్నదని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి.ఈ సందర్భంగా జెడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ మీదుగా వేలాది మంది విద్యార్థులు బిగి పిడికిలి జెండాలు చేతబట్టి, జీనా హైతో మర్ నా సిఖో-కదం ఫర్ లడ్ నా సికో అని గర్జిస్తూ ఖమ్మం పురవీధుల్లో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళక్షేత్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అధ్యక్షతన "విద్యార్థి బహిరంగ సభ" జరిగింది.ఈ బహిరంగ సభలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మంజిల్లాకార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని ప్రజాస్వామిక వాదులను,ప్రశ్నించే గొంతులను, దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర పాలనలో ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీలో చేసిన చట్టాలు, తీసుకువచ్చిన సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు నేటికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైనాయని తెలిపారు.దేశంలో ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి, జైలు పాలు చేస్తూ, చిత్రహింసలు పెడుతూ, చివరికి ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ,ఆదివాసి గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో మతం ముసుగులో స్త్రీలపై దాడులు, అత్యాచారాలు చేసిన వారిని, బ్యాంకులను కొల్లగొట్టి ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయిన బడా బాబులకు బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు.దేశంలో బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం- 2020 ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు లేకుండానే తీసుకువచ్చి భారతీయ విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయకరిస్తూ భావి భారత పౌరులను కుల, మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే భారత విద్యార్థి ,యువత శక్తి యుక్తులను నిర్వీర్యం చేస్తూ, దేశంలో బ్రాహ్మణీయ మనువాద తిరోగమన విధానాలను పున ప్రతిష్టించే చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. నేటి విద్యార్థి ,యువత సమాజంలో పాలకులు తీసుకు వస్తున్న దేశ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలన్నారు. విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రగతిశీల సమాజాన్ని స్థాపించుకోవాలని , ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, గణేష్, సహాయ కార్యదర్శి సాయి,సురేష్, వి.వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, జే.ఎన్.యు.ఢిల్లీ పి.డి.ఎస్.యు. విద్యార్థినేత తిరుపతి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు అంగడి కుమార్, మునిగేల శివ ప్రశాంత్, బి.అజయ్, వి.కావ్య,పి.అనూష, దీక్షిత, సీతారాం, నాగరాజు, సాయి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.






## జానమ్మ మృతదేహానికి నివాళులర్పించిన
# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 23,(తరంగాలు): మండలంలోని కోనాయిచలం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి ఎల్లారెడ్డి తల్లి రాగి జానమ్మ మరణించి నందున రాగి జానమ్మ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు, స్వామి, ప్రజా ప్రతినిదులు , ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# మోడల్ స్కూల్ లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల




జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 23,(తరంగాలు): మండలం లోనిమోడల్ స్కూల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైందని జఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతిలో 100 సీట్లకు, 7 నుంచి 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జనవరి 28వ తారీఖు నుంచి ఫిబ్రవరి 28వ తారీఖు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఆరవ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10 తరగతులకు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. హాల్ టికెట్లను ఏప్రిల్ 9 వ తారీకు నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబిసీ విద్యార్థులకు 125 రూపాయలు, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు ప్రవేశ రుసుము ఉంటుందని తెలియజేశారు. వివరాలకు్ స్త్రఎం.్వశ్రీఖఅస్త్రుఖుఖ. స్త్రశీజ. అఅ వెబ్ సైట్ లో చూడవచ్చని తెలిపారు. మోడల్ స్కూల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఇంగ్లీష్ మీడియంలో విద్య బోధించడం జరుగుతుందన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, ఒకేషనల్ కోర్సులు, పక్కా భవనం, అందమైన తరగతి గదులు,నాణ్యమైన ఫర్నిచర్, మినరల్ వాటర్ ప్లాంట్, గ్రంథాలయం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, ఆటస్థలం మొదలైన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. జఫర్గడ్ చుట్టుపక్కల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమత ఇంటిగ్రేటెడ్ ప్లేవె స్కూల్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం




కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.23, తరంగాలు:శుక్రవారం సమత ఇంటిగ్రేటెడ్ ప్లేవె స్కూల్ నందు వసంత పంచమి పునరస్కరించుకొని శ్రీ సరస్వతి మాత పూజ అభిషేకం మరియు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.. పూజ్యశ్రీ అనంతరామయ్య ఆచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారి పూజా కార్యక్రమాలు మరియు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించడం జరిగింది. చిన్నారులు, స్కూల్ పిల్లలు సరస్వతి మాత శ్లోకాలు వల్లవేస్తూ సరస్వతి మాత గేయాలనుపాడడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాణాల నాగరాజు మాట్లాడుతూ సరస్వతి మాత కృపా కటాక్షాలు ప్రతి ఒక్క విద్యార్థి మీద ఉండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు.దీంతోపాటు ఈ సంవత్సరం నర్సరీలో అడ్మిషన్ పొందే ప్రతి ఒక్క విద్యార్థికి పూర్తిగా ఉచిత విద్యను అందిస్తామని తెలపడం జరిగింది. కావున ప్రతి తల్లిదండ్రులు వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడవలసిందిగా యాజమాన్యం కోరుకుంది.. ఈ కార్యక్రమంలో పండితుల కరుణాకర్ రావు,బేబీ సరోజినీ, అల్లం జ్యోతి, ముత్యాల ప్రజ్ఞ శ్రీ,, లలిత,పద్మ,సిమ్రాన్ , భాగ్యలక్ష్మి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు..




# పీక్లా తండా వనాలకుంట కు ఎస్ఆర్ఎస్ పి జలాలు

**ఆదర్శంగా నిలుస్తున్నా సర్పంచ్ ఝాన్సీ నరేశ్ నాయక్..**



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి.23, తరంగాలు:పీక్లా తండా అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. పిక్లా తండా గ్రామ సర్పంచ్ ఝాన్సీ నరేశ్ నాయక్ చొరవతో ఎస?ర?స్ పి కాలువ జలాలు వనాలకుంట వరకు చేరాయి. గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన కాలువలను స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రం చేయించడం తో గ్రామస్తులు అభినందిస్తున్నారు.కాలువల్లో పేరుకుపోయిన మట్టి, పిచ్చి మొక్కలు తొలగించడంతో నీటి ప్రవాహం సజావుగా మారింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్?ను అభినందించారు. వ్యవసాయానికి తగినంత నీరు అందడం వల్ల పంటలకు మేలు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న సర్పంచ్ ఝాన్సీ నరేశ్ నాయక్ చర్యలు ఇతర గ్రామాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ,ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు.

# వాసవి క్లబ్ సేవలలో మేము సైతం భాగస్వామ్యం అవుతాం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి.




కల్వకుర్తి జనవరి 23 తరంగాలు ప్రతినిధి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో మేము సైతం భాగస్వామ్యం అవుతామని నాగర్ కర్నూల్ శాసనసభ సభ్యుడు కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ వాసవి క్లబ్, వనిత క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా క్లబ్ ద్వారా అందుతున్న సేవలను తెలుసుకొని రాబోయే రోజులలో చేపట్టే కార్యక్రమాలలో మా వంతు భాగస్వామ్యం అవుతామని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 108 ఏ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన వాసవి క్లబ్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు అందించడంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర ఎంతో గొప్పదన్నారు.ఇటీవలే సైనికుల సంక్షేమ నిధికి 20 లక్షల రూపాయలు అందించి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంస అందుకున్న చరిత్ర తమది అన్నారు. రాబోయే రోజులలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ ప్రాంతంలో చేపట్టాలని గవర్నర్ రమేష్ నూతన కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విశ్వనాథ్ నగేష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సంక్షేమకార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు.వాసవి క్లబ్, వరితో క్లబ్ అధ్యక్షులుగా సంబు శ్రీనివాసులు అపర్ణ, కార్యదర్శులుగా సబ్బు పాండు అనిత, కోశాధికారులుగా ఆకుతోట నాగరాజు ఆకుతోట స్వాతి వారి కార్యవర్గంతో గవర్నర్ కల్మిచర్ల రమేష్ ప్రమాణస్వీకారంచేయించారు. 2026 సంవత్సరంలో కార్యక్రమాలు 2026 సంవత్సరంలో కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించాలని రమేష్ కోరారు.ఈకార్యక్రమంలోఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మల్టీపుల్ హకీం రాజేష్, ఇంటర్ నేషనల్ డైరెక్టర్ మిడిదొడ్డి రాధాకృష్ణ, వల కొండ చంద్ర శేఖర్, కార్యదర్శి సర్వీసెస్ బాదం శివకుమార్ ,డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ చిదిరే శ్రీనివాస్, వైస్ గవర్నర్ ప్రవీణ్, డిస్టిక్ ఇన్చార్జి లు, కుట్ర బాలాజీ, వాసా రమేష్ , వాసా రాఘవెందర్, కొొందండ రాములు, శివా జగదీశ్వర్, వీరబొమ్మ సురేష్, డిస్టిక్ జాయింట్ సెక్రటరీ లు చిగుళ్ళ పల్లి రమణ, బాదం నరేందర్,గంధం ప్రసాద్, డిస్టిక్ కోఆర్డి నేటర్ లక్ష్మణ స్వామి, డివి నారాయణ,జోన్ చైర్మన్ అర్థం సాయికృష్ణ, లలిత మహిళ లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రరాక్రమ దివస్ వేడుకలు




పర్వతగిరి,తరంగాలు (జనవరి 23):- ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజును

పురస్కరించుకొని మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోతు దేవీలాల్ ఆదేశాల మేరకు ఈరోజు పర్వతగిరి మోడల్ జూనియర్ కళాశాల యందు సుభాష్ చంద్రబోస్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పరాక్రమ దివాస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ.. సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి లేని మహానీయుడు అని, మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తాను అంటూ స్వతంత్రం కోసం పోరాడిన మహా వ్యక్తి నేతాజీ అని, భారతదేశ స్వాతంత్రం కొరకు ఆయుధాలు ఎంతో అవసరమని తెలియజేస్తూ స్వాతంత్రం కొరకు పోరాడిన మహా వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన రోజును భారతదేశం జరుపుకునే జాతీయ కార్యక్రమనీ,ఈ వేడుకను ప్రతి సంవత్సరం జనవరి 23న పరాక్రమ్ దివస్ గా జరుపుకుంటున్నామని,ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారత జాతీయ సైన్యం (ఆజాద్ హింద్ ఫౌజ్) స్థాపించారని విద్యార్థినీ విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్ రాజేంద్ర నాయక్ మరియు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper



## నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా సీనియర్ సిటిజెన్లకి సన్మానం



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.23, తరంగాలు:ఇంటికన్నె గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా సీనియర్ సిటిజెన్లకి సన్మానం చేయడం జరిగింది ప్రతి ఒక్కరూ నమ్మకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే ప్రతి ఒక్కరి జన్మహక్కని తెలియపరిచారు ఓటు అనేది జరగబోయే రాజకీయ భవిష్యత్తులను తీర్చిదిద్దే గొప్ప వరమని తెలియపరిచారు డబ్బుకు అమ్ముడుపోకుండా మీ యొక్క ఓటుని వినియోగించుకోవాలని తెలియపరిచారు మీ ఓటు ద్వారానే ఒక దేశ ఒక భవిష్యత్తుని మార్చవచ్చని ఈ సందర్భంలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మక్త్యనాయక్, వార్డు సభ్యులు లు పెదగాని వెంకటేశ్వర్లు,స్కూల్ హెడ్ మాస్టర్ శారద యుపిఎస్సి హెడ్మాస్టర్ హోమ్ జి అంగన్వాడి టీచర్ పెదగాని సునీత, గుడెల్లి నాగమణి ,లింగమ్మ,మరియు ఆయమ్మలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 23, తరంగాలు:మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం స్వామి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నేతాజీ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన అపూర్వ త్యాగాలను గుర్తు చేశారు. స్వాతం త్ర పోరాటంలో ఆయన చూపిన ధైర్య సాహసాలు, దేశభక్తి, నాయకత్వ గుణాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు నేతాజీ ఆశయాలనువసంత పంచమి సందర్భంగా పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

### కూసుమంచి ఎన్టీఆర్ సర్కిల్ లో కేక్ కట్ చేసిన నాయకులు



పాలేరు ఆర్సీ, 23జనవరి ( తరంగాలు) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మందపల్లి కోటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలగటి రామనాథం, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఇంటూరి నాగరాజ్ చౌదరి, జిల్లా నాయకులు గోపి వెంకన్న, ఉపాధ్యక్షుడు శివ, తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పల ఉదయ్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు తుళ్లూరి భాస్కరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవింద ఎల్లయ్య, జూనియర్ ఎన్టీఆర్ మండల శాఖ అధ్యక్షుడు ఐత గాని నవీన్ కుమార్, నలగాటి స్వామి, మండల పార్టీ మైనారిటీ నాయకులు షేక్ దస్తగిరి, బిసి సెల్ అధ్యక్షుడు మల్లబోయిన పిట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు..




పాలేరు ఆర్సీ,23 జనవరి ( తరంగాలు) : పాలేరునియోజక వర్గంలో కూసుమంచి మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత 2 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో ఉన్న ప్రధాన రహదారులు, అంతర్గత రహదారుల వెంబడి ఉన్న సైడ్ కాలువలు మట్టితో, మురుగుతో నిండి ఉండటం వలన గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ప్రధాన సమస్యగా చూయించడం జరిగింది. ఆ సమస్యను దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎన్నికైన సర్పంచ్ కొండ కృష్ణవేణి, పాలకవర్గ సభ్యులు శుక్రవారం సైడ్ కాలవలల్లో మట్టి, మురుగు చెత్తను తొలగించే పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి పనులను పరిశీలించి, మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సుపరిపాలన అందించడమే కారవ్యం గా పనిచేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ కృష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి రాళ్లబండి నీరజ, వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం, మంద నవ్య, చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం రానున్న సీఎం సలహాదారు, రాష్ట్ర మంత్రులు..



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి.23, తరంగాలు: కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు శనివారం శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే భుక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రం లో ఆర్టీసీ బస్టాండ్, 50 పడకల హాస్పిటల్, శ్రీ శక్తి భవన్ శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారు. మరియు మున్సిపాలిటీ 16 వార్డుల అంతర్గత అభివృద్ధికి రూ.60 కోట్ల పనులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.వారు కేసముద్రం పట్టణంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లోల పాల్గొని సభలో పాల్గొననున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## తండ్రి జ్ఞాపకార్థం సేవా మార్గరౌ విద్యార్థులకు కానుకలు, అన్నదానం

### మడిపల్లి యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్



తొర్రూర్ జనవరి 23 తరంగాలు...మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో ఇటీవల తండ్రి గుండెపోటుతో మరణించిన అప్పనపురి సోమలింగా చారి. తన తండ్రి అనుకోకుండా గుండెపోటుతో మరణించాడనే బాధ కడుపులో ఉన్నా కూడా తండ్రి ఆత్మ శాంతి కోసం సమాజసేవే లక్ష్యంగా మడిపల్లి గ్రామంలో ఉన్న యుపిఎస్ స్కూల్ లో తండ్రి జ్ఞాపకార్థం సమాజానికి సేవ చేయాలనే భావనతో ఒక కొడుకు ముందుకు వచ్చాడు.తన తండ్రి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా విద్యార్థులకు లంచ్ బాక్సులు, పెన్నులు గిఫ్ట్?లుగా అందించి, అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. తండ్రి ఆశయాలను సేవ రూపంలో కొనసాగించడం నిజమైన నివాళి అని కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.గ్రామస్థులు, స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ,"ఇలాంటి కార్యక్రమాలు యువతకు ఆదర్శం" అని ప్రశంసలు కురిపించారు.తండ్రి జ్ఞాపకాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా,సమాజానికి ఉపయోగపడే కార్యాచరణగా మలిచిన ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తినిచ్చే ఉదాహరణగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సోమేశ్వర్, బాలు, బ్రహ్మచారి, సంధ్య, మనోజ్ కుమార్, కృష్ణ మరియు వారి బంధువులు పాల్గొన్నారని అని తెలిపారు.


## కేసముద్రంలో ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జనవరి.23, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో వివేకవర్ధిని హై స్కూల్ విద్యాసంస్థల అధినేత, టస్మా జిల్లాఅధ్యక్షుడు,కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాలెండర్?ను ఆయన తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ,ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైందని తెలిపారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. నూతన సంవత్సరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విద్యారంగంలో మరిన్ని విజయాలు తీసుకురావాలని, ప్రతి పాఠశాల నాణ్యమైన విద్యకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ క్యాంపస్ ఇన్?చార్జి చిర్ర విజయ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఐక్యతతోనే విద్యాసంస్థల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ బోధనా విధానాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చీకటి బీరయ్య, మహమ్మద్ గౌస్, డెక్క లక్ష్మణ్, సతీష్, ప్రవళిక, హారతి ఠాగూర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండు మురళి ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయ బృందం సభ్యులు హాజరై, నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నూతన సంవత్సర శుభాకాంక్షలతో సార్థకంగా కొనసాగింది.

## తొర్రూరు మున్సిపాలిటీ లోని 4 వార్డుల లో సిపిఐ పోటీ కి నిర్ణయం

### ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు ఓమా బిక్షపతి



తొర్రూర్ జనవరి 23 తరంగాలు...తొర్రూర్ మున్సిపల్లో లో సిపిఐ నాలుగు వార్డులో ను పోటీ చేసేందుకు సిపిఐ పార్టీ నిర్ణయించినది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి మాట్లాడుతూ...అగ్ర నాయకత్వం. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కు ముందు సిపిఐ నాయకత్వం పోటీ కి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నాలుగు వార్డులలో ఎక్కువగా కార్మిక కుటుంబాల ఉన్న ఇటువంటి వార్డులలో ఓటర్లు అధికంగా ఉన్నందున బరిలో ఉండాలి అన్ని సిపిఐ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ జిల్లా సమితి కి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సూచన చేసినందున కార్మిక వర్గం తో నిత్యం సంబంధాలు కలిగి ఉన్న నాయకులను బరిలోకి దించాలని తొర్రూరు సిపిఐ మండల నాయకత్వం నిర్ణయాన్ని తీసుకుంది. దీనిని స్వాగతిస్తూ నాలుగు వార్డులలో సిపిఐ నాయకులు పోటీ లో ఉంటారాని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు ఘనపురం లక్ష్మణ్, పెరబోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, జిల్లా సమితి సభ్యులు మంగళపల్లి మల్లయ్య, సూరబోయిన వీరన్న, వెలిశాల ప్రభాకర్, బొల్లు వెంకన్న, బొల్లు శ్రీను, పల్లె సైదులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో ప్రతిభ చాటితే మంచి భవిష్యత్తుడిసిసిబి

# డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,ఎస్సై వరప్రసాద్.



కల్వకుర్తి. జనవరి 23 తరంగాలు ప్రతినిధి

కర్తల్ మండల కేంద్రంలోని మక్త మాదారంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులుగ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ఆటతీరును వారిలో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు.కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామ ఉపసర్పంచ్, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మక్త మందారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వరప్రసాద్, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి గంప వెంకటేష్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలు ఆడడం మూలాన మానసిక ఆందోళన దూరం అవుతుందని క్రీడల్లో ప్రతిభ చాటితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వారన్నారు. యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి



మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య నాయకులు కిషన్, నరసింహ, స్వామి, లక్ష్మీ భాష, శ్రీధర్ నాయక్, మాజీ సర్పంచులు సులోచన సాయిలు, హరిచంద్ నాయక్, లక్ష్మీ, కృష్ణ నాయక్, మాజీ ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి, వార్డు సభ్యులు సరిత నాగేష్, యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ గణేష్, రాములు నాయక్, నాయకులు బొద్దు కృష్ణయ్య, ప్రభాకర్, దుర్గం జంగయ్య, కోటియా, రాములు, నరేష్, మర్ల చెన్నయ్య, రమేష్, జలీల్, రాజేందర్, నరేష్, సాయిలు, మల్లేష్, స్వామి, చందు, బాలకృష్ణ, నరేందర్, క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.